Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్: 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 121 | Saturday 12.04.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 121 | శనివారం 12. 04. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

ఆడవాళ్ల వ్యక్తిత్వ హననం చేస్తే అదే వారికి...

# చివరి రోజు...

ఏలూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన

తప్పులు చేసే వారి పట్ల చండశాసనుడిగా ఉంటానని స్పష్టీకరణ

ఆడపిల్లల క్యారెక్టర్ గురించి చెడుగా మాట్లాడడమేంటని ఆగ్రహం



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తే అదే వారికి చివరి రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఘాటుగా హెచ్చరించారు. ఏలూరు జిల్లా పర్యటనలో ఆయన మాట్లాడుతూ, తప్పులు చేసే వారి పట్ల చండశాసనుడిగా ఉంటానని స్పష్టం చేశారు వైసీపీ హయాంలో రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదని, ఇప్పుడు తప్పు చేసిన వారిని శిక్షించే బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని అన్నారు. వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకున్న నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నాడు అసెంబ్లీలో తనను బూతులు తిట్టారని చంద్రబాబు వెల్లడించారు. అది కౌరవ సభ అని, గౌరవ సభగా మారాకే మళ్లీ సీఎంగా అసెంబ్లీలో అడుగుపెడతానని చెప్పానని గుర్తు చేసుకున్నారు. ఆడపిల్లల వ్యక్తిత్వాల గురించి చెడుగా మాట్లాడితే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. త్వరలో బీసీ సంరక్షణ చట్టం తీసుకువస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. మహాత్మా జ్యోతి రావు పూలే గారి స్ఫూర్తితో ఈచట్టం తెస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వచ్చాకే వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగిందిన అన్నారు. బీసీలకు ఉద్యోగాల్లో 33 శాతం, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించామని చెప్పారు. జిల్లాల వారీగా బీసీ భవన్ ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు. బీసీ వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యత అని చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధాని అమరావతిలో బీసీ విద్యార్థుల కోసం సివిల్స్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు ఇస్తున్నామని, ఈ ఏడాది లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యమని చంద్రబాబు వెల్లడించారు. త్వరలోనే అందరికీ తల్లికి వందనం అందిస్తామని చెప్పారు. ముఖ్యంగా, రాష్ట్ర రైతాంగానికి అండగా ఉంటామని, లాభదాయకమైన వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తామని తెలిపారు. మే నెల నుంచి రైతులకు విడతల వారీగా రూ.20 వేలు అందజేస్తామని వివరించారు. కోర్టు మిగతా 2 లో

## కేటీఆర్... తుస్సుమనిపించారు




హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) భూముల వ్యవహారం వెనుక రూ. 10 వేల కోట్ల కుంభకోణం ఉందని ఆరోపణలు చేసిన కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల కుంభకోణాన్ని 48 గంటల్లో బయటపెడతానని సవాల్ చేసిన కేటీఆర్, ఇప్పటి వరకు చేసిందేమీ లేదని అన్నారు. కేటీఆర్ హైడ్రోజన్ బాంబు వేస్తే దాని వల్ల ఎన్ని ప్రాణాలు పోతాయో, దేశం ఎంత అల్లకల్లోలమవుతుందోనని ఆందోళన చెందామని, చివ రకు ఉల్లిగడ్డ బాంబు కూడా వేయలేకపోయారని ఎద్దేవా చేశారు. అభివృద్ధి కార్యక్రమాలతో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే కేటీఆర్ జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. బిల్లీరావుతో మిగతా 2 లో

## చేబ్రోలు కిరణ్‌నులోకేశ్... పోషిస్తున్నారు

: అంబటి రాంబాబు



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : మాజీ ముఖ్యమంత్రి జగన్ భార్య భారతిపై దారుణ వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ ను మంత్రి నారా లోకేశ్ పోషిస్తున్నారని మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు అన్నారు. వైసీపీ నేతలపై సుదీర్ఘ కాలంగా కిరణ్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. పోలీసుల అదుపులో ఉన్న మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ను కలిసేందుకు నల్లపాడు పీఎస్ కు అంబటి వచ్చారు. మిగతా 2 లోగా

చంద్రబాబు సీటు కోసం సొంత పుత్రుడు, దత్త పుత్రుడు...

## పోటీ పడుతున్నారు

ఏడాది తర్వాత రెడ్ బుక్ మడిచి ఎక్కడ పెట్టుకుంటారు?: జోగి రమేశ్

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీఐడీ విచారణకు హాజరయ్యాన్న జోగి రమేశ్

అక్రమ కేసులతో తనను భయపెట్టలేరని వ్యాఖ్య



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : తన పై అక్రమ కేసులు పెట్టి ఏదో సాధించాల నుకుంటున్నారని మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తం చేసే హక్కు కూడా తమకు లేదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఇంటిపై దాడి చేసిన కేసులో సీఐడీ విచారణకు జోగి రమేశ్ శుక్రవారం హాజరయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ మిగతా 2 లో

వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా...

## పట్టా రిజిస్ట్రేషన్

మంగళగిరిలో మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమం

ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారా లోకేశ్

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నానని వెల్లడి



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కు కూడా వస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు మధ్యాహ్నం మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సభలో తాడేపల్లి మహానాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. నేడు మొత్తం 1030 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలు మిగతా 2 లో

ఇలాంటి సైకో గాళ్లను నడిరోడ్డుపై...

## ఉరితీయాలి



వదిన భారతి రెడ్డిపై కిరణ్ చేసిన వ్యాఖ్యల పట్ల షర్మిల ఏమన్నారంటే...!

వైఎస్ భారతిపై ఐ-టీడీపీ కార్యకర్త కిరణ్ అనుచిత వ్యాఖ్యలు

ఇటువంటి నీచపు వ్యాఖ్యలు తీవ్రవాదంతో సమానం అని ఆగ్రహం

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : వైసీపీ అధినేత జగన్ అర్ధాంగి వైఎస్ భారతి రెడ్డిపై ఐ-టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ చేసిన అసభ్యకర వ్యాఖ్యల పట్ల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల స్పందించారు. భారతి రెడ్డిపై సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఇలాంటి నీచపు వ్యాఖ్యలు తీవ్రవాదంతో సమానం... ఈ సైకో మిగతా 2 లో

అటవీ భూమిని అమ్మడమే తప్పు.. నీది కాని భూమిని అమ్మడం...

## ఇంకా పెద్ద తప్పు...



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : అటవీ భూమిని అమ్మడమే తప్పు.. నీది కాని భూమిని అమ్మడం ఇంకా పెద్ద తప్పు అని సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పారదర్శకత లేకుండా మొదట రూ. 30 వేల కోట్లని ఆ తర్వాత రూ. 20 వేల కోట్లని చివరికి రూ. 16 వేల కోట్లకు ఆ భూమి విలువను కుదించి తన వాళ్లకు కట్టబెట్టడానికి రేవంత్ రెడ్డి ఆర్థిక మోసానికి పాల్పడుతున్నాడు. ఈ వ్యవహారాన్ని బీఆర్ఎస్ పార్టీ వదిలిపెట్టదు. ఆర్‌బీఐ గవర్నర్‌కు, సీరియస్ ఫ్రాడ్ మిగతా 2 లో

## ఆస్తి పన్నులో 5శాతం రాయితీ..!

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 11: కుప్పం నగరపాలక సంస్థకు సంబంధించి 2025 -26 ఆర్థిక సంవత్సరానికి ముంద స్తుగా ఆస్తి పన్ను చెల్లించిన వారికి ఐదు శాతం రాయితీ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు కుప్పం మున్సి పల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించి పన్ను మొత్తాన్ని ముందస్తుగా ఏక మొత్తంగా ఏప్రిల్ 30వ తేదీ లోపు చెల్లిం చిన వారికి 5 శాతం రాయితీ లభిస్తుంద న్నారు. ఈ నెలాఖరులోగా ఆస్తి పన్ను చెల్లించి అసలులో ఐదు శాతం రాయితీ పొందాలన్నారు. ఐదు శాతం రాయితీ అవ కాశాన్ని కుప్పం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పనులు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. గత ఆర్థిక సంవత్సరం లో బకాయిలు ఉన్నవారు పూర్తిగా చెల్లిస్తే అపరాధరుసు ము 50%వర్తిస్తుందని పేర్కొన్నారు.పన్ను లను పుర పాలక కార్యాలయంలోని పుర సేవ కౌంటర్ వద్ద,చెల్లించవచ్చని తెలిపారు. అన్ని సెలవు రోజుల్లోనూ పురపాలక కౌంటర్ పనిచేస్తుందని కమిషనర్ తెలిపారు.

## అనాధ శవాలకి ......

# అంత్యక్రియలు నిర్వహించిన డీకేపల్లి డివి భాస్కర్..



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11: కుప్పం మున్సిపాలిటీ పరిధిలో గత మూడు రోజుల క్రితం అనుమానా స్పదస్థితిలో మృతి చెందిన గుర్తుతెలియని రెండు అనాధ శవాలకి డికెపల్లి మాజీ సర్పంచ్ మనీ తమ్ముడు డివి భాస్కర్, అతని అనుచరులు భరత్, డి. సోము, అప్పు, సాయికుమార్, మాడల్ కాలనీ నాగభూషణం, అంబులెన్స్ డ్రైవర్ తో కలిసి రెండు అనాధశవాలకు అంత్యక్రియ లు నిర్వ హించారు. గత రెండు రోజుల క్రితం కుప్పం రైల్వే స్టేషన్ సమీపంలో ఇద్దరు అనుమాస్పదంలో మృతి చెందడం తో మృతుల జాడ తెలియకపోవడంతో పోలీసులు కుప్పం ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి అంత్యక్రియలు నిర్వహించమని కుప్పం రైల్వే పోలీసులు డికె పల్లి మణి ని కోరగా... తను అందు బాటులో లేకపోవడంతో వెంటనే తన తమ్ముడు భాస్కర్ కు వెంటనే అంత్యక్రియ లు చేయమని తెలుపడంతో శుక్రవారం కుప్పం స్మశానవాటికలో సంప్రదాయ పద్ధ తిలో అంత్యక్రియలు నిర్వహించడం, జరిగిందని డి వీ భాస్కర్ ఈ సందర్భంగా తెలిపారు.అనాధలుగా ఎవ్వరు లేని నిస్స హాయ స్థితిలో తయారైన అనాధ శవాలకి తమ సంస్థ అన్ని వారై పోలిసుల అనుమ తితో అంతిమ సంస్కారాలు నిర్వహించ డంలో ముందుంటుంది.ఈ కార్యక్రమం ను రైల్వే హెడ్ కానిస్టేబుల్ శివ, కుప్పం రైల్వే పోలీస్ సిబ్బంది నిర్వహించారు.

## భారతదేశం గర్వించదగ్గ మహనీయుడు ......

## మహాత్మా జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 11: శ్రీకాళహస్తి శ్రీరామ్ నగర్ కాలనీ 109 పోలింగ్ బూత్ నందు బిజెపితిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డా,చంద్రప్ప గారి ఆధ్వర్యంలో శ్రీమహాత్మ జ్యోతి రావు పూలే జన్మదినం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కంద్రిగ ఉమా,పోలింగ్ బూత్ అధ్యక్షులు ప్రియాంక, అరుణ,లత,జ్యోతి లు పాల్గొని జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు.

## సర్పంచ్ పుష్ప శివాజీల ఆధ్వర్యంలో .....


## జోరుగా పారిశుద్ధ్య



వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11: వెదురు కుప్పం మండలం నల్లవెంగనపల్లి పంచాయతీలో కార్యదర్శి కె.లక్ష్మీ నరసింహ, సర్పంచ్ పుష్ప శివాజీల ఆధ్వర్యంలో శుక్రవారం రోజు జోరుగా పారిశుద్ధ్య పనులు చేస్తున్నారు. పంచాయతీ కేంద్ర సమీపంలో గల మిట్టూరు గ్రామం వద్ద పేడదిబ్బలను శుభ్రపరచటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రెస్కోలో వినియోగ దారులకు.....

## వన్ టైం సెటిల్మెంట్ చేయాలి




కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 11: రెస్కో ( కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ) లో వినియోగదారులకు వన్ టైం సెటిల్మెంట్ చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.శుక్రవారం వినియోగ దారు లు తమ సమస్యలపై మీడియాకు వివరిం చారు.కుప్పం నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో పేద, మధ్య తరగతి ప్రజలు రెస్కో లో వినియోగదారులుగా ఉంటున్నా రని వీరికి గత ప్రభుత్వంలో కూడా వన్ టైం సెటిల్మెంట్ చేశారని తెలిపారు. విద్యుత్ వినియోగం కు సంబంధించిన వన్ టైం సెటి ల్మెంట్ విషయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తీసుకెళ్లి సమస్య పరిష్కరించాలని వినియోగదారులు కోరారు.

# పారదర్శకంగా భూముల రీ సర్వే ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 11: శ్రీకాళహస్తి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భూముల రీసర్వే పారదర్శకంగా నిర్వహి స్తు న్నట్లు శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి మండలం మన్న వరంలో శుక్రవారం రీసర్వే గ్రామ సభ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆర్డీవో భాను ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా ల్లో దీర్ఘ కాలికంగా భూ సమస్యలు ఉన్నా యన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అత్యధికంగా భూముల సమస్య లు వస్తున్నాయ న్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర భూము ల రీ సర్వే చేయాలని నిర్ణ యించింద న్నారు. ఈ రీ సర్వే రైతుల సమక్షంలో నే వివాదాలకు తావులేకుండా రెవిన్యూ సిబ్బంది చేస్తోందన్నారు. మొదటి విడతలో భాగంగా ఎర్రగుడిపాడు రెవిన్యూ పరిదిలో రీ సర్వే పూర్తి చేశామన్నారు. రెండవ విడతలో మన్నవరంలో 4,125 ఎకరాలు, కొత్తపల్లి చింతలలో 425 ఎకరాల్లో రీ సర్వే చేస్తున్నామన్నారు.ఇందు కోసం మన్నవరం పరిధిలో ఆరు, కొత్తపల్లి చింతల పరిధిలో రెండు బృందాలు ఏర్పా టు చేశామన్నారు. ఒక్కో బృందంలో వీఆర్వో,విలేజ్ సర్వేయరు,వీఆర్ ఏ సభ్యులుగా ఉంటారన్నారు. మొదటగా గ్రామ సభ ఏర్పాటు చేసి రీసర్వే మొదలు పెడ తామన్నారు. రైతుల నుంచి ఏవైనా అభ్యం తరాలు ఉంటే ఈ సభలో స్వీకరిస్తామన్నా రు. రీ సర్వేలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే రైతులు తెలియచేయాలని ఆర్డీవో బానుప్రకాశ్ రెడ్డి కోరారు.రీసర్వే పూర్తయిన గ్రామాల్లో రైతుల జాబితా ప్రదర్శిస్తామన్నా రు. ఇందులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తామన్నారు. రైతులు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఇన్ ఛార్జి తహసీల్దారు ప్రేమ్ కుమార్, ఐఓ ఎస్ రాంప్రసాద్, మండల సర్వేయరు పురుషోత్తం, వీఆర్వో వినోద్ కుమార్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకి పౌష్టికాహారం మీద ....

## అవగాహన కార్యక్రమం



వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11: గర్భిణీ స్త్రీలు చిన్న పిల్లలు కి సరైన పౌష్టికా హారం చాలా అవసరం దానిమీద అవగా హన కార్యక్రమంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుంది. అంగన్వాడి సూపర్వైజర్ శ్రీ శిల్ప భజవతి , అంగన్వాడీ టీచర్స్ వరదయ్యపాలెం మండలంలోని నేలటూరు స్కూల్ టీచర్లు గ్రామంలోని గర్భిణీ స్త్రీలు మరియు విద్యార్థులకు పౌష్టిక ఆహారం యొక్క ప్రాముఖ్యత గురించి విస్తృతంగా అవగాహన కల్పించి సీజన్లుగా వచ్చే వ్యాధులనుంచి ఎదుర్కొనుటకు సరైన పౌష్టికా ఆహారంతో ఎదుర్కొన వచ్చని సిపిడిఓ మేడం తెలిపారు.

## కుటుంబ సమేతంగా దర్శించుకున్న.....

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణం రాజు



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 11: శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మ వార్ల దర్శనార్థమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస నసభ డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణం రాజు కుటుంబ సమేతంగా విచ్చేశారు. వీరికి శ్రీకాళహస్తి దేవస్థానం కార్యనిర్వాహ ణాధికారి టి.బాపిరెడ్డి,కోలా ఆనంద్, చెంచ య్య నాయుడు దక్షిణ గాలిగోపురం వద్ద స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక రాహుకేతు పూజలు నిర్వహించారు. స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనంఏర్పాటు చేశారు. అనంతరం మేధా గురుదక్షిణా మూర్తి సన్నిధానం వద్ద శేష వస్త్రంతో సత్క రించి వేదపండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని,తీర్థప్రసాదాలను అందచేశారు .ఈ



కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి టి.బాపిరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి,అసెంబ్లీ పార్టీ కన్వీ నర్ కోలా ఆనంద్ తో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ వ్యవసా య మార్కెట్ కమిటీ చైర్మెన్ రంగినేని చెంచ య్య నాయుడు, బిజెపి జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో కన్వీనర్ మేళాగారం సుబ్ర మణ్యం రెడ్డి, వినోద్ బాలాజీ, కుమార్, గిరిధర్ సాయి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో ఘనంగా ......

# మహాత్మా జ్యోతిరావు 198వ జయంతి వేడుకలు




శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 11: శ్రీకాళహస్తి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలోని ఓబీసీమోర్చా నేతలతో కలసి శ్రీకాళహస్తి పట్టణంలో కోలాహలంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలతో అలంకరించి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11వ తేదీన జన్మించారు. ఆయన సుప్రసిద్ధ భారతీయ సామాజిక కార్యకర్త,ఆలోచనాపరుడు, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త, రచయిత, పూలే అంటరానితనం నిర్మూలన కోసం అహర్ని శలు పనిచేసారని కోలా ఆనంద్ తెలియ జేశారు. మహిళలు, అణగారిన కులాల ప్రజలలో విద్యావ్యాప్తికి అవిరళ కృషి చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వాడవాడలా బీజేపీ నాయకులు, కార్య కర్తలు జ్యోతిరావు పూలే జయంతి వేడు కలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ, ఘనంగా 198 జయంతి సందర్భంగా ఆయనకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం నాయకులకు, కార్యకర్తలకు, విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య దర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ తో పాటు జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీకో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా సభ్యులు ఎస్వీ రమణ,జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపాలెం రవిఅచ్చారి,మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, ఓబీసీ మోర్చా అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు,పుచ్చకాయలు రమేష్ యాదవ్,సజ్జా హరీష్,గిరిధర్ సాయి, చైతన్య, కయ్యూరు తులసీ,వెంగళతూరు నాని, అబ్దుల్లా,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో పరిశ్రమల....

## విద్యుత్ వినియోగదారుల సదస్సు

### సదస్సులో పాల్గొన్న ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ



శ్రీసిటీ,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 11: ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీఎస్పీడీసీ ఎల్) తిరుపతి సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.సురేంద్ర నాయుడు శుక్రవారం శ్రీసిటీలో నిర్వహించిన పరిశ్రమల విద్యుత్ వినియో గదారుల సదస్సులో పాల్గొన్నారు. విద్యుత్ వినియోగం,సరఫరా,ఇతర విద్యుత్ సమ స్యలపై పరిశ్రమల ప్రతినిధులతో ఆయన చర్చించారు. పరిశ్రమ వర్గాల పలు సందే హాలను నివృత్తి చేశారు. అలాగే విద్యుత్ సరఫరా అంతరాయాన్ని అరికట్టి, మెరు గైన సరఫరా అందించడంపై ట్రాన్స్కో పుత్తూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థానిక ఏడీలు,ఏఈలకు పలు సూచనలు, ఆదే శాలు ఇచ్చారు.పరిశ్రమల విద్యుత్ విని యోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

# సాంఘిక విప్లవ జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే




పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11:అన్నమయ్యజిల్లా పీలేరు మాలమహా నాడు మండల ప్రధాన కార్యదర్శిదప్పే పల్లి ఆనంద్ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్దగల మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన 198 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గసభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బోదే షా వలి లు,మాట్లాడుతూ భారత సాంఘిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే ఆయన మహారాష్ట్ర పూణేలో 1827 ఏప్రిల్ 11న అట్టడుగు వర్గంలో జన్మించే నాటికి మనువాద ధర్మం నాలుగు పాదాల నడుస్తోంది కుల వ్యవస్థలో అట్టడుగున ఉన్న అస్పృశ్యులలాగే సమాజంలో పురు షులకు సమానంగా ఏమాత్రం అవకాశాలు పంచుకునే పరిస్థితి స్త్రీలకు లేదు అనాధ మహిళలకు శి పూలే దంపతులు బడుగు వర్గాల విజ్ఞాన వికాసాల కోసం సత్యశోధక సంస్థలు స్థాపించాబ్రిటిష్ ప్రభుత్వ దృష్టిని వారి సమస్యల వైపునకు మళ్ళించడంలో పూలే విజయం సాధించారు ఈ కార్యక్రమం లో జెట్టి దుర్గా ప్రసాద్, కార్యవర్గ సభ్యులు తుమ్మల రవి కుమార్,బిస్మిల్లా ఆటోయూని యన్ కార్మికులు వి.శివ,యన్.చక్రపాణి, బాబూనాయుడు అక్రమ్,రిజ్వాన్,మౌలా, మస్తాన్,అలీ,మదనా,ఖాదర్ బాషా, మహ బూబ్ బాషా,సుబ్బు,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## 126 వ ఎస్ మట్టం మహాభారత ఉత్సవం

### అంగరంగ వైభవంగా ద్రౌపది కల్యాణోత్సవం..

ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11: ఎస్ఆర్ పురం మండలం వెదురు కుప్పం మండలం 2 మండలాల పరిధిలో ఎస్ మట్టం వద్ద126 మహాభారత ఉత్సవాలు ప్రారంభమయ్యాయి,ఈ మహాభారత ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ద్రౌపతి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా చుట్టు పక్కల ఆయకట్టు ఉభయదారులు నిర్వ హించారు.ఈ దౌపతి కళ్యాణోత్సవానికి చుట్టుపక్కల భక్తులు ఆయకట్టు ఉబయ దారులు దాతలు పాల్గొన్నారు ప్రతిరోజు రాత్రి వీధి నాటకం మధ్యాహ్నం హరికథ నిర్వహిస్తారు కావున చుట్టుపక్కల ప్రజలు మహాభారత ఉత్సవాన్ని జయప్రదం చేయ వలసిందిగా ఉభయ దారులు తెలిపారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 11: అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలో బీసీ హక్కుల పోరాట సమితి, భారతీయ అంబేద్కర్ సేన నాయకులు సంయుక్తంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణ నందు ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఎద్దుల మహేష్ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పాలకుంట శ్రీనివాసులు, ఎద్దుల మహేష్ లు మాట్లాడుతూలి భారతదేశ ఆధునిక యుగ వైతాళికుడు, దేశ ప్రప్రథమ సామాజిక తత్వవేత్త, గాంధీ కంటే ముందే మహాత్ముడిగా జన నిరాజవిశిష్టమూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని వీరు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు సుధారాణి,%వా.వా% మనీ, జి .రఫీ (స్పోర్ట్స్) చింతకాయల చైతు, అబ్బవరం సురేష్ ,శివకుమార్, భారతీయ అంబేద్కర్ సేన నాయకులు ముల్లంగి కృష్ణయ్య, పల్లెపాగు హరినాధ, ముల్లంగి గురవయ్య, సురేంద్ర, వీరయ్య దళిత నేత సదాశివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు 38 మంది ఎంపిక




పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11: అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణం లోని మార్గదర్శి డిగ్రీ కళాశాల నందు నిర్వహించిన జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీయులైన మారుతి సుజుకి జపాన్ కంపెనీ డైకాన్ కంపెనీ వారు నిర్వహించిన జాబ్ మేళాకు 92 మంది హాజరు కాగా 38 మంది ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ నాగార్జునరెడ్డి ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ నాయుడు తెలిపారు డైరెక్టర్లు లోకేష్ రెడ్డి చంద్రశేఖర్ సుదానంద రెడ్డి జనార్దన్ రెడ్డి అభినందించారు.

### ఎస్ ఎస్ నూతన మొబైల్ షాప్ ను ....
## ప్రారంభించిన విజయానంద రెడ్డి



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11: ఎస్ఆర్ పురం మండలం కొత్తపల్లి మిట్టలో ఎస్ ఎస్ నూతన మొబైల్ షాప్ ను వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జ్ విజయానంద రెడ్డి ప్రారంభించారు. ఈ ఎస్ ఎస్ నూతనమొబైల్ షాప్ లో నూతన మొబైల్స్ అతి తక్కువ ధరకే విక్రయిస్తామని అలాగే మొబైల్ సర్వీస్ చేస్తాం అలాగే గిఫ్ట్ బాక్స్ లో అతి తక్కువ ధరకే అందిస్తామని ఎస్ఎస్ మొబైల్ షాప్ అధి నేత శివ తెలిపారు అనంతరం ఎస్ఎస్ మొబైల్ షాప్ ప్రారంభించిన విజయానంద రెడ్డి మొదటి వస్తువును కొనుగోలు చేశారు అలాగే వ్యాపారంలో బాగా లాభాలు వచ్చే విధంగా చూసుకోవాలని ఎస్ ఎస్ మొబైల్ అధినేత శివకు తెలియజేశారు ఈ కార్య క్రమంలో వైసీపీ పార్టీ జిల్లా కార్యదర్శి విజయ్ బాబు కొత్తపల్లి సర్పంచ్ డిల్లయ్య కటిక పల్లి సర్పంచ్ మార్కొండయ్య కొత్త పల్లి టిడిపి యువ నాయకుడు సాము కోటిరెడ్డి బాబురెడ్డి గండు మని దొరస్వామి గోవిందరెడ్డి సుధా కుప్పయ్య, యుగంధర్ జానకిరామ్, సుధాకర్ వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 11: కుప్పం పట్టణ నడిబొడ్లన నున్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జ్యోతిరావు పూలె జయంతి వేడుకలను పట్టణ ప్రముఖులు సామాజికవేత్త పివి ఉపేంద్ర కుమార్ జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ తులసీనాథ్ సామాజిక కార్యకర్త మాజీ సర్పంచ్ ఎం.శివశంకర్ కుప్పం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జి వదివేలు కుప్పం మండల బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రీధర్ కుప్పం మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శి కే ఆర్ శ్రీహరి మాజీ సర్పంచ్ వి.జయరాం ప్రముఖ సామాజిక కార్యకర్తలు వేలు కుమార్ భూపతి తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయాలను ఆదర్శాలను కొనసాగించాల ని అలాగే కుప్పం నియోజకవర్గంలో బీసీ కులాలు కు చెందిన వారు దాదాపు 70 శాతం వరకు అత్యధికంగా ఉన్నారని పేర్కొన్నారు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ తులసీనాథ్ మాట్లాడుతూ కోపం నియోజకవర్గంలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్సీ డాక్టర్ శ్రీకాంత్ ఆంధ్రప్రదేశ్ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ డాక్టర్ పి ఎస్ మునిరత్నం తదితర పెద్దలకు ప్రముఖులతో కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేయడం జరుగుతుందని అన్నారు కావున ప్రతి ఒక్కరు కలుసుకొని త్వరలోనే జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా జరిపించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

### మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం....
## ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకం
### ఏపీఎస్ఆర్టీసీ ఉపఅధ్యక్షులు పి ఎస్ మునిరత్నం



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11: కుప్పం నియోజకవర్గ లో తెలుగుదేశం పార్టీ ఆఫీసు లో మహాత్మా జ్యోతిరావు పూలే గారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ ఉపఅధ్యక్షులు ప్రసంగిస్తూ బడుగు,బలహీనవర్గాల అభ్యు న్నతికి విశేష కృషిచేసిన మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. అంటరానితనం,కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరా టం చేశారు. స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే సమసమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. మహా త్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకం. ఆయన స్ఫూర్తితో బీసీల అభ్యున్నతికి ఆది నుంచీ కృషిచేస్తూ బీసీల పార్టీగా పేరుగాంచింది తెలుగుదేశం. పూలే గారి ఆశయ సాధనకు పునరంకితం కావ డమే మనం అర్పించే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు రాజకుమార్, కుప్పం మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్, స్టేట్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ సురేష్ బాబు,జనసేన నియోజక వర్గ అధ్యక్షులు నరేష్ కుప్పం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మురళి,చెక్కు నత్తం మనీ,వెంకటరమణ,మున్సిపాలిటీ అధ్యక్షు లు సతీష్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పార్టీ బలోపేతానికి కృషి చేయండి: జిల్లా బిజెపి అధ్యక్షుడు



వెదురుకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 11 : రానున్న స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి బిజెపి నాయకులు కార్యకర్తలు తమ వంతు కృషి చేయాలని జిల్లా బిజెపి అధ్యక్షుడు జగదీష్ నాయుడు, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి రాజేంద్రలు సంయుక్తంగా పిలుపునిచ్చారు. శుక్రవారం వెదురుకుప్పమండలం భారతీ య జనతా పార్టీ అధ్యక్షులు బోడి రెడ్డి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో వెదురుకుప్పం మండలం తిరుమలయ్య పల్లి పంచాయ తీలో భారతీయ జనతా పార్టీ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షుడు మాట్లాడు తూ పార్టీ ఆదేశాలు మేరకు స్థానిక ఎన్నిక ల్లో కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియజేసి పార్టీ విజయానికి ప్రతి ఒక్క రూ కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం పార్టీ యొక్క స్థితిగతుల గురిం చి నాయకులు కార్యకర్తలతో జిల్లా అధ్యక్షు డు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి రాజేంద్రలు చర్చించారు. అక్కడ జరిగిన కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ బోడి రెడ్డి హను మంత రెడ్డి మండల ఉపాధ్యక్షులు సోమ శేఖర్ రాజు కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మ ణ్యం రెడ్డి రాజేంద్రరెడ్డి సీనియర్ నాయ కులు చెంగారెడ్డి,విజయభాస్కర్ రెడ్డి ఎస్టీ మోక్ష మండల అధ్యక్షులు శేఖర్,యువ మోర్చా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ,ప్రధాన కార్యదర్శి బాలాజి రెడ్డి,సోషల్ మీడియా ఇంచార్జ్ గుణశేఖర్ రెడ్డి,ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి,శంకర్ రెడ్డి,మాధవ రెడ్డి, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వి కోటలో ఘనంగా......
## మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి...,



వీకోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11: వీకోట మండలం, వి కోట పట్టణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్లో గల మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే గార్ల చిత్ర పలకం జ్యోతిరావు పూలే జన్మదినో త్సవాన్ని పురస్కరించుకొని మహాహ్మ జ్యోతి రావు పూలే గొప్ప సంఘ సంస్కర్త, సామాజిక విప్లవ కారుడని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఉలగ నాథన్ గణపతి,సిద్ధార్థ స్కూల్ యజమాని నాగభూషణం, భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వీ దొరస్వామిలు అన్నారు.శుక్రవారం అంబేద్కర్ సర్కిల్ నందు మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రి బాయి పూలే చిత్ర ఫలకం వద్ద పూలే 198 వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సోము, సర్పంచ్ విశ్వనాధ్, చిట్టిబాబు, నాగరాజు, బాస్ జిల్లా కార్యదర్శి సి వినోద్ కుమార్, ఫోటో స్టూడియో అంజి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో విద్యార్థులకు వీడ్కోలు..



వీకోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11: వీకోట మండలం, వీకోట పట్టణం స్థానిక చౌడేపల్లి రోడ్డులో గల విజయవాడ వారి శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం వేడుక గా జరిగింది. సమావేశంలో పాల్గొన్న పాఠ శాల ఏజీఎం సురేష్ మాట్లాడుతూ విద్యార్థి జీవితానికి ఇంటర్ దశ కీలకమని, పదవ తరగతి పరీక్షలు రాసి కళాశాలలో అడుగు పెట్టే విద్యార్థులకుశుభాకాంక్షలు తెలుపారు ఆర్ ఐ చక్రధర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా వేలాదిమందికి ఉన్నతస్థానాలను చేరుట లో తోడ్పాటు అందిస్తున్న శ్రీచైతన్య విద్యా సంస్థలను ఎన్నుకుని విద్యార్థుల భవిష్య త్తుకు బంగారుబాట వేసుకోవాలని సూచిం చారు. ప్రిన్సిపల్ భానుకిరణ్ రెడ్డి విద్యార్థు లకు శుభాకాంక్షలు తెలుపుతూ క్రమశిక్షణ తో, నిర్దిష్టమైన ఆశయాన్ని ఏర్పరచుకొని దాన్ని చేరేలా ప్రయాణించాలని, ఇంటర్లో గల వివిధ కోర్సులపై విద్యార్థులకు, తల్లి దండ్రులకు అవగాహన కల్పించారు. అనం తరం జరిగిన పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో డీన్ వెంకటేష్ , ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

### గంగాధర నెల్లూరు మండల.....
## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వెంకటరెడ్డి



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11: గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా వెంకటరెడ్డి ని నియమించినట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీ అభివృద్ధి చేయడంతో ఆయన సేవలను గుర్తించి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా వెంకటరెడ్డి నియమించడం జరిగింది నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామికి గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కృపాలక్ష్మికి వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

### మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని......
## ఘనంగా నిర్వహించిన భారతీయ అంబేద్కర్ సేన



శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11: కుప్పం నియోజకవర్గం శాంతిపురం బాబా సాహెబ్ అంబేద్కర్ గారి సర్కిల్లోభారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు.ఈ యొక్క మహోన్నత మైన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి యం బాలకృష్ణ హాజరయ్యారు.ఈ సమా వేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ,భారతీయ అంబేద్కర్ సేన తరపు న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషం గా ఉందని,19వ శతాబ్దంలో ఆవిర్భవించిన సామాజిక విప్లవ మూర్తి మహాత్మ జ్యోతి రావు పూలేగారు. 1827 మహారాష్ట్రలో మాలి కుటుంబంలో జన్మించిన ఈచారిత్రక నిర్మాత భారతదేశ పునర్నిర్మాణమునకు కావలసిన ఎన్నో సాధనాలను అందించార ని కొనియాడారు.మహాత్ములు ఎక్కడినుం డో పుట్టుకురారు. సామాజిక సంఘర్షణ నుంచి వ్యక్తిత్వ ఔన్నత్యమునుండి జనిస్తా రు. అనడానికి మహాత్మాపూలే నిదర్శనం అని ప్రశంసలు కురిపించారు.గాంధీ కంటే అర్థ శతాబ్ది ముందే మహాత్మా బిరుదును ప్రజా సమూహాల నుండి అందుకున్న వారు పూలే.బౌద్ధ సారంగా ఆయన జీవితంసాగిం దన్నారు.అప్పటివరకు ప్రశ్నించడానికి వీలు లేకుండా కొనసాగుతున్న బ్రాహ్మనీయ సమాజాన్ని తన చారిత్రక సామాజిక తాత్విక ప్రశ్నలతో ఒక కుదుపు కుదిపారని, నూతన సమాజ నిర్మాణానికి ఉపపత్తులు రూపొందించారని అన్నారు.బడుగు బల హీన వర్గాల అభ్యున్నతి కోసం విద్యాల యాలను స్థాపించి విద్య ద్వారానే జ్ఞాన వంతమైనటువంటి సమాజం సాధ్యమని, కులవివక్ష అంటరానితనం నిర్మూలనకోసం మహాత్మ జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే ఇరువురు దంపతులు వారి యొక్క అంతిమ శ్వాస వరకు పోరాడిన మహనీయులుఅని కొనియాడారు.వారు కలలు గన్న సమాజం కోసం పాటుపడాలని మన సారా కోరుకుంటున్నానని,అప్పుడే ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించినట్టు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బాస్ జిల్లా నాయకులు శంకరప్ప,బాస్ శాంతి పురం మండల అధ్యక్షులు జై చంద్ర, బాస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాగభూషణం, మండల ప్రచార కార్యదర్శి కళ్యాణ్, బాస్ నియోజకవర్గ నాయకులు తిమ్మరాజు, బాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, బాస్ నక్కనపల్లి పంచాయతీ అధ్యక్షులు కోదండప్ప, అరవింద్ యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు, ఆటో యూనియన్ నాయకులు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు.?

## పవన్ స్ట్రాటజీ తో జగన్‌కు... ఇబ్బందులు తప్పవా..?

విజయవాడ : జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీని నియోజకవర్గాల్లో బలోపేతం చేయడం మీద కంటే ఎక్కువగా వ్యూహాలపైనే ఆధారపడుతున్నట్లుంది. అధికారంలోకి రాకముందు, వచ్చిన తర్వాత కూడా పవన్ కల్యాణ్ నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేయడం, ప్రతి నియోజకవర్గంలో జనసేన ఇన్ ఛార్జులను నియమించకపోవడం వంటివి చేయకపోవడం కూడా వ్యూహంలో భాగమేనని అంటున్నారు. తక్కువ స్థానాలు తీసుకుని అయినా హండ్రెడ్ పర్సెట్ స్ట్రయిక్ రేటును సాధించడమే లక్ష్యంగా ఆయన పనిచేయాలనుకుంటున్నారు. మరొక వైపు చంద్రబాబు నాయుడుతోనూ, ఢిల్లీలోని బీజేపీ పెద్దలతో సయోధ్యగా ఉంటూనే ముందు అనుభవం సంపాదించుకోవాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లుంది.అందుకే అవకాశం ఉన్నప్పుడల్లా చంద్రబాబును తన మాటలతో ఆకాశానికి ఎత్తుతున్నారు. చంద్రబాబు నాయుడు పదిహేనేళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలని చెబుతూ టీడీపీ కార్యకర్తలతో పాటు కమ్మ సామాజికవర్గం ఓటర్లకు కూడా పవన్ కల్యాణ్ దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తుంది. అదే సమయంలో పవన్ కల్యాణ్ నిరంతరం ప్రజల పక్షాన నిలబడతారన్న పేరును ఇప్పటికే తెచ్చుకున్నారు. ప్రధానంగా గిరిజనుల ఓట్లను ఆయన కొల్లగొట్టేందుకు సిద్ధమయ్యారు. ముఖ్యంగా ఎస్టీ నియోజకవర్గాల్లో వైసీపీ నేటికీ బలంగా ఉంది. అలాంటి చోట తాను తరుచూ పర్యటిస్తూ ఆ గ్రామాల్లో రహదారులను నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

## ద్రావిడ విశ్వవిద్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి



గుడిపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 11: కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలం లోని ద్రావిడ విశ్వవిద్యాలయంలో సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావుపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపా ధ్యక్షులు ఆచార్య ఎమ్.దొరసామి మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశానికిచేసిన సేవను కొనియాడారు.మూఢవిశ్వాసాలు, అజ్ఞానం రాజ్యమేలుతున్న తరుణంలో మహాత్మ జ్యోతిరావు పూలే కులపరంగా వివక్షకు గురైనారు.అనేక రచనలు చేశారు. వీరు రచించిన గులాంగిరి లో బానిసత్వపు భావజాలాన్ని కూలంకషంగా తెలియజే శారు. విద్య ఒక్కటే మనిషిలో జ్ఞాన జ్యోతి ని వెలిగించగలుగుతుందని కాంక్షించిన మహనీయుడు. మహిళలకు విద్యాగంధం అబ్బనంతకాలం ఈ సమాజం అభివృద్ధి చెందదని గుర్తించారు. తన జీవితభాగ స్వామి సావిత్రిభాయిపూలేగారిని విద్యా వంతురాలుగా గుర్తింపుని తీసుకొచ్చారు. అనేకమంది అణగారిన పేదలను చదువు కునేలా చేశారు.సొంతంగా పాఠశాలలను ఏర్పాటుచేసి బాలికలు చదువుకొనేలా చేశారు. పత్రికలు స్వయంగా ఏర్పాటుచేసి సమాజాన్ని చైతన్య వంతం వైపు నడిపిం చారు.ద్రావిడ విశ్వవిద్యాలయ కులసచి వులు ఆచార్య వి.కిరణ్ కుమార్ మహాత్మ జ్యోతిరావుపూలే జన్మదినోత్సవం నాడు ఆయన ఈ సమాజానికి చేసిన సేవను గుర్తుచేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి వుందని తెలియజేశారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మనదేశంలో ప్రతి ఒక్కరికి వుండాలని మహాత్మ పూలే ప్రగాఢంగా విశ్వసించేవారు. తొమ్మిదేళ్ల తన భార్యకు భర్తగానేకాదు తొలిగురువుగా నిలిచి అందరికి ఆదర్శప్రాయుడైనాడు.భారత దేశంలో 1879లో నిర్బంధమైన ప్రాథమిక విద్య కొనసాగించా లని,అప్పటికే కొన్ని దేశాలలో కొనసాగుతు న్న విషయాన్ని అనాటి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయారని తెలియజేశారు. అకడ మిక్ డీన్ ఆచార్య కె. శ్యామల మహాత్మ జ్యోతిరావు పూలే సొంతంగా నడిపే పాఠ శాలలకు ఆర్థిక స్థోమత లేని సమయంలో ధైర్యంగా సమాజాన్ని ఎదుర్కొని నిలబడ్డారు.విద్యావంతమైన సమాజంలోనే విజ్ఞా నం, శాస్త్రీయత నెలకొనివుంటుందని గుర్తిం చిన తొలి సంఘసంస్కర్త మహాత్మ జ్యోతి రావు,ఈ కార్యక్రమంలోఎస్సీ,ఎస్టీ సెల్ కో ఆర్డినేటర్ డా.జి. శైలమ్మ,అధ్యాపకులు, అధ్యాపకేతర ఉద్యోగులు,విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదంచేశారు.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036